# కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించాలి

**భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు**

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 2 : జిల్లాలోని రైతులు పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు అన్నారు. సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పత్తికి ప్రభుత్వం రూ.7020 మద్దతు ధర నిర్ణయించిందని తెలిపారు. రైతులు ఆధార్ నంబర్ వెంట తీసుకురావాలని సూచించారు. ఏదైనా కారణం వల్ల వేలిముద్రల నాణ్యత తక్కువగా ఉంటే ఐరీష్ స్కాన్ చేయనున్నట్లు చెప్పారు. ఒక వేలి ముద్రలు, ఐరీష్ స్కాన్ కాకపోతే ఓటీపీ ప్రామాణికంగా తీసుకోనున్నట్లు తెలిపారు. ఆధార్‌తో అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాలో మాత్రమే డబ్బులు జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ కాసర్ల దేవేందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మార్కెట్ కార్యదర్శి పాల్గొన్నారు.

# జ్వరంతో వ్యక్తి మృతి



నాగరాజు (ఫైల్)

మంగపేట, అక్టోబర్2 : మండలంలోని బోరునర్సాపురం గ్రామానికి చెందిన బిల్‌పాటి నాగరాజు(36) హైదరాబాద్‌లోని ఓ దవాఖానలో జ్వరంతో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం మృతి చెందాడు. బంధువుల కథనం ప్రకారం.. నాగారాజుకు పది రోజుల క్రితం జ్వరం రాగా స్థానికంగా, ఏటూరునాగారం, హనుమకొండలో వైద్యం చేయించారు. అయినా తగ్గక పోవడంతో నాగరాజును వైద్యుల సూచన మేరకు హైదరాబాద్ తరలించి అక్కడ చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. మృతుడికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

# తెలంగాణలో అన్ని వర్గాల అభివృద్ధి

- ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్‌మిశ్రా
- భవన నిర్మాణాల భూ పంపిణీలో కలెక్టర్ కీలక పాత్ర
- కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న సర్కారు
- ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే..
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



పద్మశాలీ సంఘం భవన నిర్మానానికి భూ పంపిణీ పత్రం ఇస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 2 : సమాజంలో అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. సోమవారం సింగరేణి ఇల్లందు క్లబ్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల భవన నిర్మాణాల కోసం భూ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి కలెక్టర్, ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సమానత్వాన్ని బోధించిన మహాత్మాగాంధీ జయంతి రోజున 13 కుల సంఘాల భవనాలకు భూమి కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెలంగాణలో ప్రతివర్గం అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఏషియా కప్‌లో రాష్ట్రానికి చెందిన నందిని కాంస్య పతకాన్ని సాధించించడం గర్వకారణమన్నారు. కుల సంఘాల భవన నిర్మాణాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నదని, జిల్లాలోని పాత్రికేయులకు సైతం ఇంటి పట్టాలు అందించామని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూస్తున్నదని తెలంగాణ రాష్ట్రం మాత్రమేనన్నారు. భూపాలపల్లి జిల్లాలోని వివిధ కుల సంఘాలకు భూమి కేటాయింపు చేయాలని నిర్ణయించిన తర్వాత సింగరేణి ఆధీనంలో ఉన్న భూమిని సేకరించి, చదును చేసి అందించడంలో కలెక్టర్ కీలక పాత్ర పోషించారని, ఆయన పేరు శాశ్వతంగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే ప్రసంసించారు. భవన నిర్మాణానికి తాత్కాలికంగా రూ.10 లక్షలు కేటాయిస్తున్నామని, ఎన్నికల తర్వాత పెద్ద కులాలకు రూ.కోటి, చిన్న, మధ్య తరహా కులాలకు రూ.50 లక్షల నిధులు అందజేస్తామన్నారు. భూపాలపల్లిలో రెండు ఎకరాల్లో అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తున్నామని, గిరిజన భవన నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఉచిత విద్యుత్తు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకట రాణీ సిద్ధు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేశ్‌గౌడ్, వివిధ కుల సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.




వయోవృద్ధులను సన్మానిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి ప్రేమలత, సీనియర్ సివిల్ జడ్జి మాధవి, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు


# తల్లిదండ్రులను విస్మరిస్తే చర్యలు తప్పవు

**సీనియర్ సివిల్ జడ్జి మాధవి**

ములుగుటౌన్, అక్టోబర్ 2: వయోవృద్ధులైన తల్లిదండ్రులను విస్మరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సీనియర్ సివిల్ జడ్జి మాధవి అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని సోమవారం కలెక్టరరేట్‌లో నిర్వహించగా ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి మాధవి హాజరై మాట్లాడారు. అనంతరం 'వయో వృద్ధుల పోషణ చట్టం 2007'పై అవగాహన కల్పించారు. వృద్ధుల సమస్యలకు త్వరగా న్యాయం చేయనున్నట్లు భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఈపీ ప్రేమలత, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు బాసాని రామ్మూర్తి, చాగర్ల ఐలయ్య, మంగపేట వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సామ్రాజ్యం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది నాగేంద్ర, గణేశ్ పాల్గొన్నారు.

# రామప్పలో పర్యాటకుల సందడి

వెంకటాపూర్, అక్టోబర్ 2 : గాంధీ జయంతి సందర్భంగా సెలవు కావడంతో సోమవాం రామప్ప దేవాలయానికి పర్యాటకులు భారీగా తరలివచ్చారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, బెంగాల్, మహారాష్ట్రతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి పది వేల మంది వచ్చారు. రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించగా ఆసక్తిగా విన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆలయంలో ఫొటోలు, సెల్ఫీలు దిగారు. అనంతరం రామప్ప సరస్సుకు చేరుకొని బోటింగ్ చేసి ఆహ్లాదంగా గడిపారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

# కోడి పందెం రాయుళ్ల అరెస్టు

**38మంది నుంచి ఆరుకోళ్లు, 8 కత్తులు, రూ.25,200 స్వాధీనం**


వాజేడు, అక్టోబర్ 2 : మండలంలో సోమవారం కోడి పందెం ఆడుతున్న 38 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సై వెంకటేశ్వర్‌రావు కథనం ప్రకారం.. చింతూరు గ్రామ పంచాయతీ పరిధి లక్ష్మీపురం, గెర్లగూడెం గ్రామాల శివారులో కోడి పందేలు ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు గ్రామశివారులోని చెరువు వద్ద పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సమయంలో కోడి పందేలు ఆడుతూ పోలీసులను చూసి పారిపోతుండగా అదుపులోకి తీసుకోని వివరాలు సేకరించారు. నిందితుల నుంచి ఆరు కోడి పుంజులు, 8 కత్తులు, రూ.25,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. 38 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# జాతీయ రహదారిపై పోలీసుల తనిఖీలు

వాజేడు, అక్టోబర్ 2 : మండలంలోని జగన్నాథపురం వై జంక్షన్ వద్ద ఉన్న హైదరాబాద్ టు భూపాలపట్నం 163 జాతీయ రహదారిపై సోమవారం వాజేడు ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సీఆర్పీఎఫ్ పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు వివిధ ప్రాంతాలకు వచ్చిపోయే వాహనాలను ఆపి బ్యాగులు తీసి సోదాలు చేశారు. అనుమానిత వ్యక్తుల వివరాలు తెలుసుకున్నారు. సరైన అనుమతి పత్రాలు లేని వాహనదారులకు జరిమానాలు విధించారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా కరపత్రాలు

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 2: మండలలోని పాలెం, పాత్రాపురం, వీరభద్రవరం గ్రామ శివారుల్లో సోమవారం మావోయిస్టులకు వ్యతిరేకంగా ఆదివాసీ గిరిజన సంఘాల ఐఖ్య వేధిక పేరుతో కరపత్రాలు వెలిశాయి. 'మా కొద్దు మావోయిస్టు పార్టీ, మా బతుకు మమ్మల్ని బతకనివ్వండి, మావోయిస్టు పార్టీ ఆదివాసీల ఆభివృద్ధి కోసం చేసింది ఏమిటి? అమాయక అదివాసీ యువతను పార్టీ భావజాలానికి ఆకర్షితులను చేసి వారి జీవితాలను నాశనం చేస్తున్నారు' అని అందులో రాసిఉంది.



బరాజ్ నుంచి దిగువకు వెళ్తున్న నీరు

# లక్ష్మీబరాజ్‌కు స్వల్పంగా పెరిగిన వరద

మహదేవపూర్, అక్టోబర్ 2 : మండలంలోని లక్ష్మీబరాజ్‌కు వరద ప్రవాహం స్వల్పంగా పెరిగింది. ఆదివారం ఇన్‌ఫ్లో 1.08 ,500 క్యూసెక్యులు కాగా, సోమవారం ఇన్‌ఫ్లో 1,90.140 క్యూసెక్యులకు పెరిగింది. బరాజ్ గేట్లన్నీ ఎత్తి అంతేమొత్తంలో దిగువకు నీటిని వదులుతున్నట్లు భారీ నీటి పారుదల శాఖ డీఈఈ సురేశ్ తెలిపారు. బరాజ్ ప్రస్తుత నీటి మట్టం 3.60 మీటర్లుగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**

I, **SAMBARI SAAI PRANAVI, D/o. SAMBARI PRAVEEN KUMAR** (New Name), previously called **SAMBARI BHANUSRI, D/o. SAMBARI PRAVEEN KUMAR** (Old Name), and residing at H.No. 35-6-644, Amaravathi Nagar, Gopalpur, Hanamkonda, Hanumakonda District, Telangana State, India. and solemnly declare.

**WANTED**

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565